# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 176 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 4 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించలేం

### 'సుప్రీం'లో కేంద్రం అఫిడవిట్..!

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం): వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ మేరకు కేంద్రం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే, ఆయా పిటిషన్లు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించడం సుప్రీంకోర్టు పరిధిలో లేదని చెప్పింది. ఇది చట్టపరమైన సమస్య కంటే.. సమాజానికి సంబంధించిన సమస్యగా పేర్కొంది. ఇది మొత్తం సమాజంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుందని.. ఇప్పటికే చట్టంలో పలు శిక్షలు సైతం ఉన్నాయని కోర్టు దృష్టికి

..మిగతా 2లో

# మూసీ బాధితుల కోసం ఓ 500 కోట్లు ఇవ్వండి

- మూసీ బాధితుల కోసం ఓ 500 కోట్లు ఇవ్వండి
- 1500 కోట్ల పార్టీ సొమ్ములో తీసి ఇవ్వవచ్చు కదా
- మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే
- పదేళ్ల పాటు అప్పులు ..తిప్పలు తప్ప మరోటి లేదు
- తప్పులు...అప్పులను సరిదిద్దుతూ పోతున్నాం
- పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే
- బిఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్



హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకు వచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.. వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు... అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను

..మిగతా 2లో



## కేటీఆర్‌ను వదలని కొండా సురేఖ

### కెసిఆర్ కనిపించకపోవడంలో కెటిఆర్ పాత్ర

- ఫామ్‌హౌజ్‌లో ఏమైనా చేశాడేమోనని అనుమానం
- ప్రజలు పోలీస్ స్టేషన్ వెళ్లి కేసు పెట్టాలని సూచన
- మరోమారు ఘాటు విమర్శలు చేసిన మంత్రి

సిద్దిపేట, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం): భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ పర్యటన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని తమపై పిచ్చి రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. తొమ్మిది హామీలు అమలు చేస్తే పదో హామీ ఎందుకు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. పదవీ కాంక్షతో కేసీఆర్‌ని కేటీఆరే ఏదో చేశారన్న ప్రచారం జరుగుతోంది. కేటీఆర్ సీఎం అనుకుని పిచ్చి నిర్ణయాలు తీసుకున్నారు. భారాస ఓడిపోవడానికి ప్రధాన కారణం ఆయనే. బడ్జెట్ రోజు అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్ మళ్లీ కనిపించలేదు. ఫామ్‌హౌస్‌లో ఏం చేస్తున్నారో తెలియదు. గజ్వేల్‌లో కేసీఆర్ కనిపించడంలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం. పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో భాజపా, భారాస మధ్య చీకటి ఒప్పందం జరిగింది. కవిత బెయిల్ కోసం ప్రధానితో మాట్లాడి ఒప్పందం చేసుకుని.. భారాస నుంచి భాజపాకు క్రాస్ ఓటింగ్ జరిగిందని కొండా సురేఖ ఆరోపించారు. కేటీఆర్‌కి పదవి కాంక్ష ఎక్కువ.. కేసీఆర్‌న్ని ఫామ్ హౌజ్ లోపల కేటీఆర్ గొంతు పిసికిండో ఎమోనన్న అనుమానం వస్తుందని తీన్మార్ మల్లన్న అంటున్నారు. మరీ తీన్మార్ మల్లన్న అనుమానం వ్యక్తం చేసినట్లు ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందో ఏమో కానీ.. గత కొన్ని రోజులుగా కేసీఆర్ మాత్రం కనిపించడం లేదని మంత్రి సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. గజ్వేల్ నియోజవర్గం నుండి గెలిచిన వ్యక్తి సలహాలు ఇవ్వమంటే ఎక్కడున్నాడో తెలియదని.. మిమ్మల్ని గెలిపించిన గజ్వేల్ ప్రజలకు కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలని కేసీఆర్‌ని నిలదీశారు. మా ఎమ్మెల్యే కనబడటం లేదని పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టమని కోరుతున్నానని గజ్వేల్ ప్రజలకు సూచించారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలువలేకపోయిందనే భావన నాలో ఉందన్నారు. బీజేపీకి బీఆరెస్ అమ్ముడు పోవడం వల్లనే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మెదక్‌లో ఓటమి పాలయ్యారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత జైల్

..మిగతా 2లో

## సంక్షేమ పథకాల కోసమే డిజిటల్ కార్డులు



అందరికీ పథకాలు అందుబాటు కోసమే ఈ పథకం సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం): సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న డిజిటల్ కార్డులను గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కుటుంబ డిజిటల్ కార్డులు ప్రవేశపెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కోసం పదేళ్లు ప్రజలు ఆఫీసుల చుట్టూ

..మిగతా 2లో



## కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి


### నాంపల్లి కోర్టులో కేసు దాఖలు చేసిన నాగార్జున

హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం): రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో నాగార్జున కోరారు. శుక్రవారం నాగార్జున పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపే అవకాశం ఉంది. 'మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు అసంబద్ధం. అబద్ధం' అని సినీ నటుడు అక్కినేని నాగార్జున ఇప్పటికే ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. 'రాజకీయాలకు దూరంగా ఉండే సినీప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు వాడుకోకండి.. సాటి మనుషుల వ్యక్తిగత జీవితాలను గౌరవించండి' అని సూచించారు. సురేఖ వ్యాఖ్యలను బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ఖండించారు. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మంత్రి కొండా సురేఖ వాఖ్యలు తమ కుటుంబం పట్ల, చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధమని, అబద్ధమని తేల్చిచెప్పారు. తక్షణమే ఆమె తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని

..మిగతా 2లో

## తెలుగులోనూ ఏఐ గూగుల్ జెమిని లైవ్

### గూగుల్ ఫర్ ఇండియా ఈవెంట్‌లో ప్రకటన




న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం): గూగుల్ ఇటీవల తీసుకొచ్చిన సరికొత్త ఏఐ జెమిని లైవ్ ఫీచర్ ఇకపై తెలుగులోనూ అందుబాటులోకి రానుంది. ఏటా నిర్వహించే గూగుల్ ఫర్ ఇండియా ఈవెంట్ 10వ ఎడిషన్ సందర్భంగా నేడు ఈ కీలక ప్రకటనలు చేసింది. ఈ సదుపాయాన్ని నేటి నుంచి హిందీలోనూ వినియోగించుకోవచ్చని గూగుల్ తెలిపింది. అలాగే, తెలుగు, తమిళం, బెంగాలీ, మరాఠీ, ఉర్దూ, గుజరాతీ, మలయాళం, కన్నడ భాషల్లో త్వరలోనే అందుబాటులోకి రానుందని వెల్లడించింది. గూగుల్‌కు చెందిన జెమిని AIని 40 శాతం మంది వాయిస్ ఇన్‌పుట్ ద్వారా వినియోగిస్తున్నారని గూగుల్ తెలిపింది. కేవలం ఇంగ్లీష్‌కు మాత్రమే పరిమితమైన జెమిని లైవ్ వాయిస్ ఇన్‌పుట్ ఫీచర్‌ను.. నేటి నుంచి హిందీలోనూ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. మరో 8 స్థానిక భాషలను త్వరలోనే జత చేస్తామని వెల్లడించింది. గూగుల్ ఏఐ ఓవర్‌వ్యూ సదుపాయం హిందీ భాషలో అందుబాటులో ఉండగా.. బెంగాలీ, తెలుగు, మరాఠీ భాషల్లో కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు గూగుల్

..మిగతా 2లో

## కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, కులతత్వం



### ప్రధాని మోడీ ఫైర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం): మరో రెండు రోజుల్లో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం ముగియడానికి రెండు గంటలకు ముందు ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. అవినీతి, కులతత్వం, మతతత్వం, ఆశ్రిత పక్షపాతానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ప్రధాని మోడీ అన్నారు. గత కొన్ని రోజులుగా తాను హర్యానాలో పర్యటిస్తున్నానని, ప్రజలు మూడోసారి బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్

..మిగతా 2లో



### పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

## సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు

### 24న వాదనలు వింటామని స్పష్టం చేసిన ధర్మాసనం

హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా తామే ఓ నిర్ణయం తీసుకుంటామని స్పష్టం

..మిగతా 2లో

# మూసీ బాధితుల కోసం ఓ 500 కోట్లు ఇవ్వండి

**మొదటి పేజీ తరువాయి...**

ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయిందని ఎద్దేవా చేశారు.. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా..? ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా..? 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది... రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా? కేటీఆర్, హరీష్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి... నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి... వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకు పోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపోతుంది.. రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు.. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు.. పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడంలేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే... పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు చెప్పండి... మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా...? పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా... ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా? విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. మీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా? మీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది.. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్పు. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.






బైబిల్ సందేశాలను అందచేస్తున్న రెవరెండ్ డాక్టర్ జి విజయభూషణం

## ఘనంగా రెవరెండ్ సీహెచ్ దేవదాస్ జ్ఞాపకార్థ కూడిక

బుద్వేల్, అక్టోబరు3(ప్రభాత ఉదయం): మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆనంద్ నగర్ లో గల షాలేం ప్రేయర్ చర్చ్ లో గురువారం దేవుని లో సంవత్సరం క్రితం నిద్రించిన రెవరెండ్ సీహెచ్ దేవదాస్ జ్ఞాపకార్థ కూడిక ఘనంగా జరిగింది. రెవరెండ్ సీహెచ్ దేవదాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

**బైబిల్ సందేశాలను వివరించిన రెవరెండ్ డాక్టర్ జి విజయ భూషణం :**

రెవరెండ్ సీహెచ్ దేవదాస్ జ్ఞాపకార్థ కూడిక లో బైబిల్ సందేశాలను హోపీ హెూమ్స్ కాలనీ కి చెందిన గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జి విజయ భూషణం అందచేశారు. యెహెూవా భక్తుల మరణం ఆయన దృష్టికి విలువైనది అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు దేవుణ్ణి అంగీకరించే వారిగా ఉండాలన్నారు. యేసయ్య నిత్య జీవం ప్రసాదించే వాడని ఆయనను నమ్మి విశ్వసించి వాక్యానుసారంగా జీవిస్తే పరలోక రాజ్యానికి వారసులవుతామన్నారు.

**దేవుని పట్ల గొప్ప ఆసక్తి గల దైవ జనులు :**

రెవరెండ్ సీహెచ్ దేవదాస్ దేవుడంటే గొప్ప ఆసక్తి ఉన్న దైవజనుడని పలువురు విశ్వాసులు, వివిధ సంఘాల కాపరులు సాక్ష్యం చెప్పారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సీహెచ్ మార్గరేట్, సీహెచ్ లీనా కుమారీ, రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ - కస్తూరి ప్రసన్న, సీహెచ్ ఇమ్మానుయెల్ - చరిష్మా, విక్టర్ - లిడియా, పాస్టర్ దినకరన్, పాస్టర్ డేవిడ్ - సలోమీ లతో పాటు రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ కె. సుందర్ పాల్, రెవరెండ్ రాజారామ్, పాస్టర్ పాల్ దేవరాజ్, పాస్టర్ ప్రణీత్ బాబు, పాస్టర్ దేవయ్య, పాస్టర్ బట్టు శ్రీకాంత్, పాస్టర్ సునీల్, పాస్టర్ క్రిస్టాఫర్, పాస్టర్ దేవయ్య, పాస్టర్ కుమార్, సిస్టర్ యేసుమని, సిస్టర్ స్వర్ణ, సిస్టర్ జెరుషా, సిస్టర్ పద్మమ్మ, సిస్టర్ చిన్న పద్మ, సిస్టర్ కవిత లు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో ఘనంగా ప్రారంభమైన శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



శ్రీ పార్వతీ దేవి అలంకరణ లో కొలువుదీరిన అమ్మ వారు

బుద్వేల్, అక్టోబరు3(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హరి హర క్షేత్రంలో గురువారం నుంచి శ్రీదేవి శరన్నవరాత్రి దసరా మహెూత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. ఈనెల 12వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. గురువారం శ్రీ పార్వతీ దేవి అమ్మవారి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. 4వ తేదీన శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా, 5న శ్రీ గాయత్రీ దేవిగా, ఆరవ తేదీ శ్రీ అన్నపూర్ణాదేవిగా, 7వ తేదీ శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా, 8న మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవిగా, ఈ నెల9వ తేదీ బుధవారం శ్రీ సరస్వతి దేవిగా, 10వ తేదీ శ్రీ దుర్గా దేవిగా , 11న శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, 12వ తేదీన శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకలలో అమ్మవారు దర్శనమిస్తారన్నారు. అదే రోజున విజయదశమి పండుగను నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ ప్రతినిధులు వివరించారు.

## కలియుగ ప్రత్యక్ష దైవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి



బుద్వేల్, అక్టోబరు3(ప్రభాత ఉదయం): కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొలువుదీరిన స్వామివారిని అందంగా అలంకరించి పూజలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరిగే రోజులలో రాజేంద్రనగర్ లో కూడా స్వామివారిని ప్రతి రోజు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. విజయదశమి వేడుకల వరకు ఇలా స్వామివారిని ప్రతిరోజు అలంకరించి పూజలు చేయడం జరుగుతుందని దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ వెంకటేశ్వర స్వామీ



## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**ఆర్.బి నగర్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

శంషాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం) బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంప్రదాయాన్ని ఈ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని గుర్తు చేస్తాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆర్.బి నగర్ సంక్షేమ సంఘం. మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు మున్సిపల్ చైర్పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడిన అనంతరం బతుకమ్మ ను తలపై ఎత్తుకొని ఆడుతూ పాడుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో ఆర్బి నగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయా నగర్ కాలనీలో పదిహేడు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, విష్ణు, షౌకత్ అలీ మున్నా, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల కోసమే డిజిటల్ కార్డులు

**మొదటి పేజీ తరువాయి...**

తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచమని అన్నారు. కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు నెంబర్ ఇచ్చి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి రిపోర్టులు కూడా కార్డులోనే డిజిటల్‌గా ఉంటాయని చెప్పారు. పేదలకు సులభతరమైన సంక్షేమం అమలు చేయడమేతమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 239 చోట్ల డిజిటల్ కార్డుల పథకం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

### పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

## సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు

**మొదటి పేజీ తరువాయి...**

చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారం నాడు తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరికొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే...లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదలైంది.

## కేటీఆర్‌ను వదలని కొండా సురేఖ

**మొదటి పేజీ తరువాయి...**

నుండి బయటికి రావడం కోసం చీకటి ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. మెదక్‌లో మేము గెలువకున్న సరే బీజేపీని గెలిపించాలనే విధంగా బీఆర్ఎస్ పని చేసిందని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేయడానికి మేము ముందుకు పోతుంటే.. పనికి మాలిన సోషల్ మీడియాతో కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలుకావడానికి ప్రధాన కారణం కేటీఆర్ అని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్‌కి మతిభ్రమించి తిరుగుతున్నాడని ఫైర్ అయ్యారు. హైడ్రా, మూసీ అంటూ కేటీఆర్ ప్రజల్లో ప్రలోభాలకు తెరలేపు తున్నాడని.. అస్సలు మూసీ ప్రక్షాళనకు తెరలేపింది బీఆర్ఎస్ పార్టీనేనని గుర్తు చేశారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకిస్తూ ప్రజల్లో ప్రలోభాలకు తెరలేపితే ఊపేక్షించబోమని.. ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని ఉండాలని ఈ వేదిక ద్వారా హెచ్చరిస్తున్నానని సురేఖ వార్నింగ్ ఇచ్చారు.

## కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, కులతత్వం

**మొదటి పేజీ తరువాయి...**

విభజన రాజకీయాలను అంగీకరించబోమని మోదీ గురువారం ఎక్స్ వేదికగా ట్వీట్లు చేశారు. 2014 నుంచి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హర్యానా ప్రజల్ని సుసంపన్నం చేయడానికి కృషి చేసిందని, అన్ని వర్గాల సంక్షేమంపై దృష్టి సారించిందని అన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తి చూపారు. తండ్రీకొడుకుల రాజకీయాల ('బాపు-బేటే కి రాజనీతి') ప్రాథమిక లక్ష్యం స్వార్థం మాత్రమే అని ఆరోపించారు. హిమాచల్, కర్ణాటక కాంగ్రెస్ వైఫల్యాలను చూసిన తర్వాత హర్యానా ప్రజలు ఆ పార్టీని అస్సలు కోరుకోవడం లేదని చెప్పారు.హర్యానాకు కాంగ్రెస్ ఎప్పటికి సుస్థిర ప్రభుత్వాన్ని ఇవ్వలేదని, ఆ పార్టీ అంతర్గత పోరును ప్రస్తావించారు.

రాహుల్ గాంధీని పరోక్షంగా ప్రస్తావిస్తూ.. రిజర్వేషన్లను అంతం చేయడానికి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎప్పటికీ భారతదేశాన్ని బలోపేతం చేయదని మోదీ అన్నారు. ఈ రోజు ప్రపంచం మొత్తం భారత్ వైపే ఉందని, ప్రపంచం చాలా ఆశలు, అంచనాలతో భారత్ వైపు చూస్తోందని, హర్యానా ప్రజలు దేశాన్ని బలోపేతం చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని, హర్యానా ఓటర్లు మరోసారి బీజేపీని ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

అంతకుముందు రోజు హర్యానా నుహ్‌లో జరిగిన ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాల్గొన్నారు. హర్యానాలో ద్వేషం, ప్రేమ మధ్య యుద్ధం జరుగుతోందని, ద్వేషాన్ని అంతం చేయాలని, భారత్ ద్వేషపూరిత దేశం కాదని, ఇది ప్రేమ కలిగిన దేశం అని అన్నారు. రాజ్యాంగంపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని, రాజ్యాంగం అలాగే ఉండేందుకు కాంగ్రెస్ పోరాడుతోందని అన్నారు. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు శనివారం పోలింగ్ జరగనుండగా, అక్టోబర్ 08న కౌంటింగ్ జరగనుంది.

## వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించలేం

**మొదటి పేజీ తరువాయి...**

తీసుకువచ్చింది. ఈ విషయంలో రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకోకుండా.. అభిప్రాయానికి రాలేమని స్పష్టం చేసింది. అయితే, ప్రతీ వివాహం మహిళ సమ్మతితో జరగడం లేదన్న విషయాన్ని మాత్రం కేంద్రం అంగీకరించింది. ఏదైనా ఉల్లంఘనలకు పాల్పడితే చట్టరీత్యా శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని.. వివాహంలో జరిగే.. జరిగే ఉల్లంఘనలకు తేడా ఉంటుందని చెప్పింది. దాంపత్య జీవితంలో తమ జీవిత భాగస్వామి నుంచి శారీరక సంబంధాన్ని కోరుకోవడం సహజమేనని.. అయితే, భార్య ఇష్టానికి వ్యతిరేకంగా ఒత్తిడి చేసే హక్కు భర్తకు లేదని పేర్కొంది. అత్యాచార నిరోధక చట్టాల కింద శిక్ష విధించడం ఎక్కువని.. వివాహంలో మహిళ సమ్మతిని రక్షించేందుకు పార్లమెంట్ ఇప్పటికే చర్యలు తీసుకుందని.. ఇందులో వివాహితలపై క్రూరత్వానికి పాల్పడే వారిని శిక్షించే చట్టాలు సైతం ఉన్నాయని తెలిపింది. మహిళల స్వేచ్ఛ, గౌరవం, హక్కులను రక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపింది.

## కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

**మొదటి పేజీ తరువాయి...**

డిమాండ్ చేశారు.తమ కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన అసంబద్ధ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి సినీనటుడు అక్కినేని నాగార్జున సతీమణి, నటి అకినేని అమల ఫిర్యాదుచేశారు. తన కుటుంబంపై సురేఖ అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. రాజకీయ వివాదాల్లోకి తమను లాగవద్దని, తన భర్త గురించి నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ఘాటుగా స్పందించారు.

### తెలుగులోనూ

## ఏఐ గూగుల్ జెమిని లైవ్

**మొదటి పేజీ తరువాయి...**

పేర్కొంది. కాగా ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం గూగుల్ ఇటీవల సరికొత్త ఫీచర్‌ను లాంచ్ చేసింది. తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్ ఆధారిత టూ-వే వాయిస్ చాట్ ఫీచర్ 'గూగుల్ జెమినీ లైవ్'ను ప్రారంభించింది. ఈ సరికొత్త ఫీచర్‌తో టైప్ చేయకుండానే దేని గురించి అయినా మాట్లాడొచ్చు. ఈ ఫీచర్‌పై మరిన్ని వివరాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

**గూగుల్ మరిన్ని కీలక ప్రకటనలు:**

గూగుల్ మ్యాప్స్‌లో కొత్తగా మరో 2 రియల్ టైమ్ వాతావరణ అప్‌డేట్స్ కనిపించనున్నాయి.

బాగా మంచు కురియడం, వరదలు సంభవించిన సందర్భంలో ఈ రియల్ టైమ్ వెదర్ అప్‌డేట్స్ వాహనదారులకు పనికొస్తాయి.

గూగుల్ పేలో UPI సర్కిల్ సదుపాయాన్ని తీసుకొస్తున్నట్లు గూగుల్ ప్రకటించింది.

ఇకపై యూజర్లు తమ UPI అకౌంట్‌ను ఇతరులతో షేర్ చేసుకోవచ్చు.

గూగుల్ పే ద్వారా ఇకపై రూ.5 లక్షల వరకు వ్యక్తిగత రుణం తీసుకోవచ్చని గూగుల్ తెలిపింది.

దీంతోపాటు గూగుల్ తమ ప్లాట్‌ఫామ్ ద్వారా రూ.50 లక్షల వరకు గోల్డ్ లోన్స్ తీసుకోవచ్చని పేర్కొంది.

ఇందుకోసం ముత్తూట్ ఫైనాన్స్‌తో జత కట్టినట్లు తెలిపింది.

గూగుల్ మ్యాప్స్‌లోని 170 మిలియన్ల ఫేక్ రివ్యూలను ఏఐ సాయంతో తొలగించినట్లు గూగుల్ ఈ గూగుల్ ఫర్ ఇండియా ఈవెంట్ 10వ ఎడిషన్ సందర్భంగా తెలిపింది.

# లాయర్‌పై పోలీసుల దాడి

**రాజేంద్రనగర్ ఉప్పరపల్లి కోర్టు ఆవరణలో దాడికి నిరసనగా న్యాయవాదులు ఆందోళన..**
**న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని తీసుకొచ్చి.. చట్టబద్ధత కల్పించాలి**
**కలీమ్‌పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...**
**ఉప్పరపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వెంకట్ రెడ్డి**


ఉప్పర్ పల్లి కోర్టులో విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం) మూసీ నిర్వాసితులకు కేటాయించబడిన డబుల్ బెడ్రూం ఇండ్లను గతంలోనే తమకు కేటాయించారని, కొంత మంది బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఈ బాధితుల తరపున న్యాయవాది ఎంఏ కలీమ్ కోర్టులో పోరాడుతున్నారు. అయితే కలీమ్‌ను టార్గెట్ చేసిన పోలీసులు, అతని ఇంట్లోకి వెళ్లి దాడి చేశారు. అంతటితో ఆగకుండా ఓ వాహనంలో ఎక్కించుకుని బయటకు తీసుకెళ్లి హింసించారు. అసభ్యకరమైన పదజాలంతో తనను దూషించారని బాధిత న్యాయవాది పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎంఏ కలీమ్‌పై దాడికి పాల్పడ్డ మాదన్నపేట పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం రాజేంద్రనగర్ ఉప్పరపల్లి కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ఆవరణలో న్యాయవాదులు ధర్నాకు దిగి నిరసన తెలిపారు. దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...గత కొంత కాలంగా న్యాయవాదులపై అనేక దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని తీసుకొచ్చి అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కలీమ్‌పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని లాయర్లు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన ప్రధాన కార్యదర్శి ఎల్.శ్రీధర్ రెడ్డి. వైస్ ప్రెసిడెంట్ వెంకటేశం. జాయినర్ సెక్రటరీ తులసీరామ్, కృష్ణ యాదవ్, పాష, ఖలీల్, సిద్దయ్య, ప్రోరెన్స్, అయ్యప్పరెడ్డి, శ్రీనివాస్ నాయుడు, సిద్దేశ్వర్, సుధాకర్ రెడ్డి, రామ్ లక్ష్మారెడ్డి, బి.ఎన్.చారి, జ్ఞానేశ్వర్ చారి, ప్రవీణ్ కుమార్, హరిప్రసాద్ రెడ్డి, శశాంత్ రెడ్డి, విజయ్ కుమార్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో పాల్గొన్న స్థానిక నాయకులు

## ఉప్పర్‌పల్లిలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లిలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం రెడ్డి బస్తి కమ్యూనిటీ హాల్లో శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా ఆ అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా నిర్వాహకులు కోరుకున్నారు. ఉప్పరపల్లి యూత్ అసోసియేషన్ అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. ఈ పూజా కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి, స్థానిక నాయకులు మోహన్ రెడ్డి, సత్తిరెడ్డి ,జీవ రెడ్డి, నరసింహారెడ్డి ,మల్లారెడ్డి, రామ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సుమన్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీపాల్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి,సుధాకర్ ,గోపి ,మధు, ఉదయ్ కాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అజయ్ కాంత్ రెడ్డి , మణికాంత్ లతోపాటు అనేకమంది వీరాంజనేయ భక్త సమాజం సభ్యులు పాల్గొన్నారు.


ఆలయంలో కొలువవేరిన అమ్మవారి పూజల్లో పాల్గొన్న యువకులు



## కామారెడ్డిలో జరిగే రైతు మహాసభలను విజయవంతం చేసుకుందాం

**రంగారెడ్డి జిల్లా భారతీయ కిసాన్ సాంగ్ అధ్యక్షులు సామ మాధవరెడ్డి**

మొయినాబాద్ అక్టోబర్ 03 (ప్రభాత ఉదయం) గ్రామాలలో రైతులకు మహాసభల పై అవగాహన సమావేశాలు. ఈ నెల 5న కామారెడ్డి లో మహాసభలు కామారెడ్డి పట్టణంలో డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగే రైతు కిసాన్ సాంగ మహాసభలను విజయవంతం చేసుకునేందుకు గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని భారతీయ కిసాన్ సన్ జిల్లా అధ్యక్షులు సామ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈనెల ఐదవ తేదీ శనివారము తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి పట్టణంలో గల డిగ్రీ కళాశాల ఆవరణలో ఐదవ తేదీన కేంద్రంలో భారతీయ కిసాన్ సన్ ఆధ్వర్యంలో చేపడుతున్న భారతీయ కిసాన్ సం రైతు మహాసభలు తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఈ రైతు రహసభలకు గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామ మాధవరెడ్డి మండల పరిధిలోని నక్కలపల్లి తోల్కట్ట మారుపల్లి చాకలిగూడ కనకమామిడి అప్ప రెడ్డి గూడ, మూర్తూజ గూడ, అమడా పూర్ ,ఖాసింహౌలి, బాకారం ,ఎంకేపల్లి ఆయా గ్రామాలలో పర్యటించారు. సందర్భంగా ఆయా గ్రామాలలో రైతుల సమావేశాలు నిర్వహించి రైతు డిక్లరేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దానిని వివరిస్తూ జరగబోయే ఈనెల 5వ తేదీ శనివారం కామారెడ్డిలో రైతు సమావేశానికి అందరూ తరి రావాలని పేర్కొన్నారు. వరంగల్లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని రైతులకు ఈ మహాసభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అదేవిధంగా రైతులకు రుణమాఫీ కాని వారి ని పరిశీలించి వెంటనే రుణమాఫీ జరిగేలా చూడాలని పేర్కొనేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు సూచించారు అన్ని గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి తెలంగాణ రాష్ట్ర కిసాన్ సాంగ్ మహాసభలను విజయవంతం చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు రైతుల సమస్యలు పరిష్కరించిందుకే ఈ మహాసభలు నిర్వహిస్తారని ఈ మహాసభలకు రైతులు తరలివచ్చి విజయవంతం చేసుకుందామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్సన్ జిల్లా కార్యవర్గ సభ్యులు కనుక మామిడి శంకర్ సుమంటి సుధాకర్ రెడ్డి మండల కార్యవర్గ సభ్యులు ఎం శివ సిహెచ్ సుధాకర్ రెడ్డి సర్దన్ పల్లి సిమ్ శెట్టి నరసింహారెడ్డి సురంగల్ ఈగ వెంకట్ రెడ్డి కేతేడ్పల్లి కృష్ణ.. ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.


బాల త్రిపుర సుందర దేవి అవతారంలో కొలవదీరిన అమ్మవారు

## శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**బాల త్రిపుర దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు .. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**

రాజేంద్రనగర్, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సర్కిల్ పరిధి బుద్వేల్ టీచర్స్ కాలనిలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో అమ్మవారు మొదటిరోజు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాలను ధరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భక్తుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తివాసులు, కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బుద్వేల్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాల్లు

రాజేంద్రనగర్ అక్టోబర్ 03(ప్రభాత ఉదయం) ఎంగిలి పూల సంబురం ఊరూ వాడా బతుకమ్మ పండుగ ప్రారంభమైంది. నిండు అమావాస్య నాడు నెలవంక నేలకు దిగి ఆడబిడ్డల నెత్తిన పొడిచినట్టు వెలుగు పూల సంబురం వెల్లివిరిసింది. రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామంలో బుధవారం ఎంగిలిపూల బతుకమ్మలతో తొమ్మిది రోజుల పూల జాతరకు ఆడబిడ్డలు ఘనంగా స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో ఆడిపాడిన ఆడబిడ్డలు, తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక్క చోటకు చేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ హొరేత్తించారు. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ ఏమేమి కాయొప్పునే గౌరమ్మ అంటూ బతుకమ్మను ఆరాధించారు. ఆడిపాడిన అనంతరం కొలనులో బతుకమ్మను నిమర్జజనం చేశారు.

## హైదర్‌గూడ శ్రీ పోచమ్మ దేవాలయంలో ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు


హైదర్‌గూడ శ్రీ పోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మహిళా భక్తులు

బుద్వేల్, అక్టోబరు3(ప్రభాత ఉదయం): హైదర్‌గూడ శ్రీ పోచమ్మ దేవాలయంలో గురువారం నుంచి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగ ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త శెట్టిగారి వసంతరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేశారు . మహిళా భక్తులు మొదటి రోజు పెద్ద సంఖ్యలో అమ్మవారికి పూజలు చేశారు. పురుషులు సైతం అమ్మవారిని దర్శించుకుని ప్రశాంతమైన వాతావరణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగాలని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల మొదటి రోజు భక్తులు కొలన్ సుభాష్ రెడ్డి, ఎం. కొమరయ్య, శెట్టిగారి నరేందర్( చిన్న) జి. పుల్లారెడ్డి, రమేష్, మ్యాడం మధుసూదన్, నల్లింగ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


హైదర్‌గూడ శ్రీ పోచమ్మ తల్లి ని దర్శించుకున్న భక్తులు



గుమ్మ కొండ కాలనీ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ సర్వే చేస్తున్న అధికారులు

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

బుద్వేల్, అక్టోబరు3(ప్రభాత ఉదయం): ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కోసం రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ గుమ్మకొండ కాలనీలో పైలట్ ప్రాజెక్టు సర్వే చేస్తున్నారు. గుమ్మకొండ కాలనీలో 937 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి ఇంటికి వెళ్లి తెల్ల రేషన్ కార్డు ఉన్న ఇంటి యజమాని, వారి కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు మంజూరు కోసం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గుమ్మకొండ కాలనీ ఎన్నుకున్నారు . ఈ సర్వే ను గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ పర్యవేక్షించారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలోకి వచ్చే గుమ్మకొండ కాలనీలో జరుగుతున్న ఈ సర్వే విజయవంతం అయితే రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని బస్తీలలో ఉన్న తెల్ల రేషన్ కార్డు దారుల వద్దకు వెళ్లి వారి వివరాలు సేకరించడానికి సర్వే చేయనున్నారు.

## శ్రీదేవీ శరన్నవరాత్రి దసరా ఉత్సవాలలో భక్తులకు శ్రీ పార్వతీ దేవి అమ్మ వారిగా దర్శనం


రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హరి హర క్షేత్రం లో శ్రీ పార్వతీ దేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మ వారిని దర్శించుకుంటున్న భక్తులు


శ్రీ పార్వతీ దేవి అమ్మ వారిని దర్శించుకుంటున్న భక్తులు..


శ్రీ పార్వతీ దేవి అమ్మ వారు

బుద్వేల్, అక్టోబరు3(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరి హర క్షేత్రం) లో శ్రీ దేవీ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమైనాయి. మొదటి రోజు శ్రీ పార్వతీ దేవి అలంకరణలో అమ్మ వారు భక్తులకు దర్శనమిచ్చారు. రాజేంద్రనగర్, బుద్వేల్, నగరానికి చెందిన భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. భక్తులు సంతోషి కుమారి, సుధా రాణి, జి. వినయ్ కుమార్ ల కుటుంబ సభ్యులు అమ్మ వారిని దర్శించుకుని పూజలు చేశారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# మురికి కూపంగా మారిన సామ ఎంక్లేవ్ రోడ్లు

**అక్రమంగా నిర్మించిన హోటళ్ల డ్రైనేజీ నీటితో నిండిపోయిన రోడ్లు .. హోటల్ యజమానులు అధికారుల నిర్లక్ష్యంతో కాలనీవాసుల అవస్థలు**








శంషాబాద్, అక్టోబర్ 3. (ప్రభాత ఉదయం) స్థానిక ప్రజా ప్రతినిధులు ఆదర్శ మున్సిపాలిటీగా చెప్పుకునే శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని సామ ఎంక్లేవ్ పరిస్థితి ఎవరైనా ఒకసారి గమనిస్తే దిమ్మతిరిగిపోతుంది. మనుషులు సంచరించే ప్రాంతమేనా ఇది అనే అనుమానం కలుగుతుంది. దానికి తోడు అక్కడ నిలిచిన మురికినీటిలో పందులు స్వైర విహారం చేస్తూ కనిపిస్తుంటాయి. ఈ పరిస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతంలో అనుకుంటే పొరపాటు పడినట్టే. అంతర్జాతీయ విమానాశ్రయం నుండి శంషాబాద్ లో అడుగుపెట్టగానే కనిపించే ట్రంప్ పెట్ రోడ్డు పక్కన. త్రీ స్టార్ హోటలను తలపించే కొన్ని హోటళ్లు తమ బాధ్యతను విస్మరించి మురికి నీటిని రోడ్లపైకి వదలడంతో కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో దాదాపు అడుగులోతు నీళ్లు ఎప్పుడు నిలుచుని ఉంటాయి. స్థానికంగా అక్రమంగ నిర్వహిస్తున్న కొన్ని లాడ్జిలు 200 గదులు ప్రతిరోజు కస్టమర్లకు కేటాయిస్తుండడంతో అక్కడ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిపోయిందని సామా ఎంక్లేవ్ కాలనీవాసులు పరమారెడ్డి. మాదిరెడ్డి వేణు రెడ్డి. సందీప్ రెడ్డి. పునీత్ రెడ్డి. రాయుడు. ఆంజనేయులు తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో శానిటేషన్ ఇనిస్పెక్టర్ బి లక్ష్మయ్య. స్థానిక కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. వెంచర్ ఏర్పాటు చేసిన వారు చిన్నపాటి డ్రైనేజీ పైప్ లైన్ నిర్మించారని కానీ ఇక్కడ అక్రమంగా వెలిసిన ఒక్కో హోటల్ లో దాదాపు 50 గదుల చొప్పున ఉ ండడంతో డ్రైనేజీ పైప్ లైన్ ఏమాత్రం సరిపోవటం లేదని ప్రతిరోజు హోటల్లో నుండి వస్తున్న మురికి నీటితో ప్రధాన రహదారిలో అడుగు మేరకు నీళ్లు నిలిచి ఉండడంతో కాలనీకి వచ్చిపోయే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్రవంతి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా ఇక్కడ మురికి నీరు నిలిచి ఉండడంతో పరిసరాల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. మురుగునీటి సమస్యలు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య తెలిపారు.



స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో రోడ్లు శుభ్రం చేస్తున్న ఎంపీ డీకే అరుణ

## స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి: ఎంపీ డీకె అరుణ

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం)స్వచ్ఛత అభియాన్‌లో కార్యక్రమంలో భాగస్వాములు కావాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. గురువారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ డీకే అరుణ స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాని నిర్వహించారు. ఎంపీ డీకే అరుణతో పాటు బీజేపీ నాయకులు చీపురుపట్టి.. చెత్త ఊడ్చి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. అక్టోబర్ 2తో స్వచ్ఛ భారత్ అభియాన్‌కు 10 ఏళ్లు పూర్తి అయిందని, ప్రధాని మోదీ పిలుపు మేరకు గద్వాలలో స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు- పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, కంటెస్టెట్ ఎమ్మెల్యే అభ్యర్థి బలిగేర శివా రెడ్డి,అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు ,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి ,రాష్ట్ర మహిళ మోర్చా ఉ పాధ్యక్షురాలు బండల పద్మావతి, తదితరులు పాల్గొన్నారు



మొక్కలు నాటుతున్న ఎంపీ డీకే అరుణ



అంజనాద్రి నగర్ లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## అంజనాద్రి నగర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

దమ్మాయిగూడెం, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం) దమ్మాయిగూడెం మున్సిపాలిటీ పరిధిలో అంజనాద్రి నగర్ కాలనీ లో మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం అంజనాద్రి నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధి సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆడపడుచులు సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.



వైద్య సీటు సాధించిన విద్యార్థిని వైష్ణవినీ సన్మానిస్తున్న నాయకులు

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని వైష్ణవి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్3(ప్రభాత ఉదయం) జిల్లా కేంద్రంలోని ఎర్ర మట్టి విధికి చెందిన మెగా ఫ్యాన్స్ జిల్లా అద్యక్షుడు బోయ జమ్మన్న కూతురు వైష్ణవి ఎంబీబీఎస్ లో సీటు సాధించింది. గురువారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసుహన్మంతు నాయుడు ఎంబీబీఎస్ సీటు సాధించిన వైష్ణవిని శాలువాతో సన్మానించి, ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోనేష్, శేఖర్ నాయుడు, ఎస్.రాము, రాయపురం వీరేష్, రవి,కామేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన డిజిటల్ సర్వే

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం)ఒకే రాష్ట్రం ఒకే కార్డు విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రేషన్, ఆరోగ్య సేవలతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారానే అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ ల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా గురువారం జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల మున్సిపాలిటీలో 9వ వార్డు, కేటిదొడ్డి మండలంలోని మైలగడ్డ గ్రామం, అయిజ మున్సిపాలిటీలోని 3వ వార్డు, అలంపూర్ మండలంలోని ర్యాలంపాడు గ్రామాలలో సర్వే నిర్వహించారు. ఇంటింటి సర్వేలో భాగంగా అధికారులు కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు సేకరిస్తూ ఆ కుటుంబ యజమానిగా మహిళ పేరును రాసుకుంటున్నారు. అదేవిధంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా ప్రత్యేక కాలంలో నమోదు చేస్తున్నారు. వారికి ప్రభుత్వం నుంచి కావలసిన సౌకర్యాలు ఇప్పటివరకు లబ్ధి పొందిన వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈక్రమంలో పైలట్ ప్రాజెక్టు కిందా ఎంపికైన కేటిదొడ్డి మండలం మైలగడ్డ గ్రామంలో డిజిటల్ సర్వేను స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాస్ రావు ప్రారంభించారు. డిజిటల్ కార్డ్ ల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమం కింద చేపడుతున్న ప్రయోగాత్మక ఇంటింటి సర్వే లో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి ఇంటింటికి వెళ్లి వారి పూర్తి సమాచారాన్ని సర్వే ఫారం లో నమోదు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటి యజమాని గా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు. డిజిటల్ కార్డుల సర్వేకు ప్రజలు తమ కుటుంబ సభ్యులు వివరాలు అందించాలని ఆయన కోరారు. సర్వే సమయంలో కుటుంబ సభ్యులు అందరూ ఉండేలా గ్రూఫ్ ఫొటో తీసుకోవాలని, ఎవరైనా అందుబాటులో లేకుండా ఐదు రోజుల్లో తిరిగి ఆ ఇంటికి వెళ్లి ఫొటోను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్,మండల అభివృద్ధి అధికారి కృష్ణమోహన్, డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్, ఆర్ఐ దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లింగన్న, అంగన్వాడి కార్యకర్త సదాశివమ్మ, తదితరలు పాల్గొన్నారు.



కేటిదొడ్డి మండలం మైలగడ్డ డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రావు

## కూలిన భారీ కటౌట్..!

**త్రుటిలో తప్పిన ప్రమాదం**

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం)వర్షం, ఈదురు గాలులు కారణంగా గురువారం మద్యాహ్నం జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ చౌక్ లో ఏర్పాటు చేసిన ఓ భారీ కటౌట్ ఒక్కసారిగా పెళ్లున విరిగి పడింది. భారీ కటట్ పక్కన నిలబడిన ఓ మహిళపై పడటంతో గాయలయ్యాయి. గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలించారు. వైస్ ఆర్ చౌక్ లో ఏర్పాటు చేసిన భారీ కౌటట్ నేలకొరగడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంతే కాకుండా కటౌట్‌కు కట్టిన సరివి కర్రలు పెద్ద శబ్దంతో పడడంతో రోడ్డుపై వెళ్లే ప్రజలు పరుగులు పెట్టారు. కటౌట్ నేల కూలడంతో గమనించిన వాహనదారులు జాగ్రత్తపడ్డారు. గద్వాల పట్టణ పరిధిలోని ధరూర్ మెట్టు, తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కటౌట్ లు, ఫ్లెక్సీలు ఈదురు గాలులకు నెలకొరిగి విద్యుత్ తీగలపై ఒరిగిపడాయి. ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కొద్దిపాటి గాలి దుమారానికి కటౌట్ లు ఇలా కూలడం దానిని ఏర్పాటు చేసిన నిర్వాహల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇలాంటి కటౌట్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన పాలకులు కార్యక్రమాల అనంతరం తొలగించకుండా అలాగే ఉంచమేంటని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా గద్వాల మున్సిపాలిటి పరిధిలో అక్రమంగా వెలసిన ఫ్లెక్సీలు, కటౌట్ లు తొలగించాల్సిందిగా పట్టణ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



పాత బస్టాండ్ వైఎస్ ఆర్ చౌక్ వద్ద నేలకొరిగిన కటౌట్

### కటౌట్ కూలి మహిళకు గాయాలు

గాలిదుమారానికి గద్వాల పాతబస్టాండ్ సమీపంలో వైఎస్ ఆర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన భారీ కటౌట్ ఒక్కసారిగా నెలకొరిగింది. అక్కడే నిల్చున్న ఓ మహిళపై కటౌట్ పడటంతో గాయాలయ్యాయి. గాయపడిన మహిళను 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్లు

కూకట్‌పల్లి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం) దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మవారిని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబు రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సప్పడి శ్రీనివాస్, జీత్ రావు, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతారాహిత్యంగా ఉన్న మెడికల్ ఆఫీసర్ విజయ్ చంద్రను వెంటనే సస్పెండ్ చేయాలి: బిజెపి నాయకులు

కూకట్‌పల్లి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం) ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ వాటర్ ట్యాంక్ పక్కనగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించి ఆరోగ్య కేంద్రం సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే డి ఎం హెచ్ ఓ తో కూడా ఫోన్ లో మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెడికల్ ఆఫీసర్ మరియు కొంతమంది సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వేల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఐరన్ , విటమిన్ 3 టాబ్లెట్స్ ప్రజలకు మరియు కిశోర బాలికలకు అందించకుండా గత కొన్ని నెలలుగా విచ్చలవిడిగా బయటపడేసి బాధ్యతారాహిత్యంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన మెడికల్ ఆఫీసర్ విజయ్ చంద్రాను సస్పెండ్ చెయ్యాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ వెంటనే పీహెచ్ సీ ని సందర్శించి సదరు సిబ్బందిపై చర్యలు తీసుకునేవిధంగా చొరవచూపి, ఆరోగ్య కేంద్రాన్ని కూడా అభివృద్ధి చెయ్యాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



అయిజ మున్సిపాలిటి పరిధిలో డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న తహశీల్దార్ మంజుల

## జిల్లాలో ప్రారంభమైన డిజిటల్ సర్వే

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం)ఒకే రాష్ట్రం ఒకే కార్డు విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రేషన్, ఆరోగ్య సేవలతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారానే అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ ల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా గురువారం జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల మున్సిపాలిటీలో 9వ వార్డు, కేటిదొడ్డి మండలంలోని మైలగడ్డ గ్రామం, అయిజ మున్సిపాలిటీలోని 3వ వార్డు, అలంపూర్ మండలంలోని ర్యాలంపాడు గ్రామాలలో సర్వే నిర్వహించారు. ఇంటింటి సర్వేలో భాగంగా అధికారులు కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు సేకరిస్తూ ఆ కుటుంబ యజమానిగా మహిళ పేరును రాసుకుంటున్నారు. అదేవిధంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా ప్రత్యేక కాలంలో నమోదు చేస్తున్నారు. వారికి ప్రభుత్వం నుంచి కావలసిన సౌకర్యాలు ఇప్పటివరకు లబ్ధి పొందిన వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈక్రమంలో పైలట్ ప్రాజెక్టు కిందా ఎంపికైన కేటిదొడ్డి మండలం మైలగడ్డ గ్రామంలో డిజిటల్ సర్వేను స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాస్ రావు ప్రారంభించారు. డిజిటల్ కార్డ్ ల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమం కింద చేపడుతున్న ప్రయోగాత్మక ఇంటింటి సర్వే లో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి ఇంటింటికి వెళ్లి వారి పూర్తి సమాచారాన్ని సర్వే ఫారం లో నమోదు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటి యజమాని గా మహిళా పేరు ఉండాలని, తదుపరి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని సూచించారు. డిజిటల్ కార్డుల సర్వేకు ప్రజలు తమ కుటుంబ సభ్యులు వివరాలు అందించాలని ఆయన కోరారు. సర్వే సమయంలో కుటుంబ సభ్యులు అందరూ ఉండేలా గ్రూఫ్ ఫొటో తీసుకోవాలని, ఎవరైనా అందుబాటులో లేకుండా ఐదు రోజుల్లో తిరిగి ఆ ఇంటికి వెళ్లి ఫొటోను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్,మండల అభివృద్ధి అధికారి కృష్ణమోహన్, డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్, ఆర్ఐ దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లింగన్న, అంగన్వాడి కార్యకర్త సదాశివమ్మ, తదితరలు పాల్గొన్నారు.



కేటిదొడ్డి మండలం మైలగడ్డ డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రావు

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్‌పల్లి, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం) తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆడపడుచులు ఆటలాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో వేలాదిమంది మహిళా మణులతో ఏర్పాటు చేసిన ఎంగిలిపూల బతుకమ్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై కోలాటాలతో ఆడి పాడి మహిళలను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడపడుచులను చల్లంగా చూడమంటు ఆడపడుచులు మొక్కుకుంటూ అత్యంత వైభవంగా నిర్వహించే పండుగ బతుకమ్మ అని అన్నారు.




Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.